# బలగం BALAGAM TV

BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com

హైదరాబాద్ గురువారం 19 ఫిబ్రవరి 2026 | www.balagamtv.com | పేజీలు 4


## అజేయంగా సూపర్ 8కు భారత్

- నెదర్లాండ్స్‌పై 17 పరుగుల తేడాతో విజయం

బలగం టీవీ, అహ్మదాబాద్




ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ 2026 గ్రూప్ దశను టీమ్‌ఇండియా అజేయంగా ముగించింది. గ్రూప్-ఏలో ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించి అగ్రస్థానంలో నిలిచింది. తాజాగా అహ్మదాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌పై 17 పరుగుల తేడాతో గెలుపొందింది.194 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నెదర్లాండ్స్ నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లకు 176 పరుగులకే పరిమితమైంది. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి 3 వికెట్లు తీసి రాణించగా, శివమ్ దూబే 2 వికెట్లు దక్కించుకున్నాడు. జస్ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్య చెరో వికెట్ సాధించారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నెదర్లాండ్స్ ఈజీగా లొంగిపోలేదు. ఓపెనర్లు మైకెల్ లెవిట్ (24), మాక్స్ ఓ (20) శుభారంభం అందించారు. మాక్స్‌ను వరుణ్ చక్రవర్తి ఔట్ చేయగా, లెవిట్‌ను హార్దిక్ పాండ్య పెవిలియన్‌కు పంపాడు. 7.5 ఓవర్లకు 51 పరుగుల వద్ద రెండు వికెట్లు కోల్పోయింది. తర్వాత బాస్ డి లీడే (33), కొలిన్ (23) కీలక భాగస్వామ్యం నెలకొల్పి జట్టును గెలుపుదిశగా నడిపించారు. అయితే అవసరమైన రన్‌రేట్

మిగితా 4వ పేజీలో

# గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం

- నెట్ జీరో స్టేట్ గా తెలంగాణ... అందుకే క్యూర్, ప్యూర్, రేర్ విభజన
- పట్టణాభివృద్ధిలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతాం
- ముంబయి క్లైమెట్ వీక్ కాన్ఫరెన్స్ లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం




బలగం టీవి, ముంబై

గ్రీన్ ఎనర్జీ ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గ్రీన్ ఎనర్జీకి తాము ప్రోత్సాహిస్తున్నట్టు వెల్లడించారు. తెలంగాణ 30 లక్షలకు పైగా పంప్‌సెట్‌లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఈ శక్తిని బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిర శక్తి ఉత్పత్తి పద్ధతులపై నిరంతరం పరిశోధనలు కొనసాగిస్తున్నామన్నారు. హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్ జీరో నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా తాము కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో కోర్ అర్బన్ రీజియన్(క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవని స్పష్టం చేశారు.


మహారాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన క్లైమేట్ వీక్' సదస్సులో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో దేశంలోని పట్టణాలు, నగరాభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణమైన విధానాలపై ముఖ్యమంత్రి తెలంగాణ దృక్పథాన్ని వివరించారు. దేశ పట్టణాభివృద్ధికి సంబంధించిన సదస్సులో మాట్లాడడం తనకు సంతోషంగా ఉందన్నారు. 2047 లక్ష్యాన్ని అర్థం చేసుకోవాలంటే 1947 నుంచి భారత అభివృద్ధి ప్రయాణాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం తొలి నాలుగు దశాబ్దాల్లో దేశంలో ప్రధాన ప్రాధాన్యతలు విద్యా వ్యవస్థ, నీటిపారుదల రంగాలేనని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నుంచి IIT, IIM, IISC వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. విద్యుత్, సాగునీటికి భారీ ఆనకట్టలను నిర్మించి రైతుల పొలాలను నీటితో అనుసంధానించామని తెలిపారు. 1990 నాటికి భారత్ ఆహార కొరత నుంచి ఆహార భద్రత సాధించిందని చెప్పారు. దీంతో ప్రజల జీవిత కాలం పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోని ఇంజినీర్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమంగా గుర్తింపు పొందే విధంగా అభివృద్ధి సాధించిందని వివరించారు. 1991 నుంచి 2020 వరకు లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్, గ్లోబలైజేషన్ (ఎ్రా+) సంస్కరణలతో భారత్ సేవా రంగంలో శక్తివంతమైన దేశంగా ఎదిగిందని సీఎం వివరించారు. టెలికాం , సాఫ్ట్ వేర్ విప్లవంతో పట్టణ మౌలిక సదుపాయాల విస్తరణ సాధ్యమైందని అన్నారు. భారత నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రపంచ కేంద్రాల్లో విజయాలు సాధించారని తెలిపారు. 1991 తర్వాత గ్లోబల్ సాఫ్ట్ వేర్, టెక్ సంస్థలు తమ బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు భారత్‌ను ఎంచుకున్నాయని అన్నారు. అందుకే ప్రపంచంలో అత్యధిక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు (+జజం) మన దేశంలో ఉన్నాయన్నారు. అయితే, ఈ టెక్ పురోగతిలో తయారీ రంగం ఎక్కువగా అవకాశాలు కోల్పోయినట్లు అభిప్రాయపడ్డారు.

కోవిడ్ అనంతరం ప్రభుత్వాల దృష్టికోణం మారిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం అభివృద్ధి వ్యూహంలో తయారీ రంగం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిరత్వం కీలకంగా మారాయని అన్నారు. ఏ ఆర్థిక వ్యవస్థకైనా విద్యుత్ ఉత్పాదక వనరులే అసలైన కరెన్సీ అన్నారు. విద్యుత్ ఉత్పత్తి, వినియోగం అభివృద్ధికి కొలమానంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను ప్రస్తావిస్తూ, రాష్ట్ర జీడీపీని 200 బిలియన్ డాలర్ల స్థాయి నుంచి 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడం లక్ష్యమని తెలిపారు. భవిష్యత్ అభివృద్ధికి ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, విద్య, నైపుణ్యాలు, వనరులు, ఉపాధి ప్రధాన స్తంభాలుగా నిలుస్తాయని అన్నారు. రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధికి తెలంగాణను జఖక్ష్మజు, ౖాఖక్ష్మజు, క్ష్మూాక్ష్మజు జోన్‌లుగా విభజించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. హైదరాబాద్‌ను 160 కి.మీ. పొడవైన ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (జఖక్ష్మజు)గా ప్రకటించగా, ఉక్ష్మక్ష్మ, 360 కి.మీ.ల రీజినల్ రింగ్ రోడ్ (క్ష్మక్ష్మక్ష్మ) మధ్య ప్రాంతాన్ని ౖాఖక్ష్మజు జోన్‌గా రూపొందించి తయారీ రంగానికి నిర్దేశించినట్లు చెప్పారు. ఈ ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద తయారీ కేంద్రంగా అభివృద్ధి చేసి "చైనా ౦1" ప్రత్యామ్నాయంగా తెలంగాణను నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ తయారీ వృద్ధి గ్రీన్ ఎనర్జీ ఆధారంగా సాగుతుందని స్పష్టం చేశారు.

### విద్యుత్ వినియోగంపై గణాంకాలు

తెలంగాణ విద్యుత్ వినియోగంపై ముఖ్యమంత్రి గణాంకాలను వెల్లడించారు. రాష్ట్రం రోజుకు సగటున 16,610 మెగావాట్ల విద్యుత్ వినియోగిస్తోందని తెలిపారు. గత ఏడాది గరిష్ట డిమాండ్ 17,162 మెగావాట్లు నమోదైందని, ఈ ఏడాది అది 19,000 మెగావాట్లను దాటుతుందని అంచనాలున్నాయని వివరించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంతో గరిష్ట డిమాండ్ 34,000 మెగావాట్లకు చేరుతుందని అంచనా వేశారు. రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తిలో సుమారు 24.8% లేదా దాదాపు 25% గ్రీన్ సోర్సుల నుంచే వస్తోందని తెలిపారు.అదేవిధంగా, 360 కిలోమీటర్ల పొడవు గల రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం కొనసాగుతోందని, రీజినల్ రింగ్ రైల్వే ప్రణాళికలు అమలులో ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు.. ORR, RRR మధ్య ప్రాంతాన్ని ప్రధాన తయారీ జోన్‌గా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు, ముఖ్యంగా డేటా సెంటర్లు, పరిశ్రమలు గ్రీన్ ఎనర్జీని కోరుకుంటున్నాయని తెలిపారు. తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న క్రమంలో వనరుల పెరుగుదలలో ప్రధాన భాగం గ్రీన్‌గా ఉండాలని తన సంకల్పాన్ని వ్యక్తం చేశారు.వాతావరణ మార్పులు, కోవిడ్ ప్రభావాలను ప్రస్తావిస్తూ, ప్రస్తుత పరిస్థితిని క్లైమేట్ ఎమర్జెన్సీగా ముఖ్యమంత్రి అభివర్ణించారు. అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి సృష్టి, ఉత్పత్తి , వినియోగం పెంపు కొనసాగుతూనే పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ మూడు జోన్‌లలో గ్రీన్ స్ట్రాటజీని అవలంబించిందని తెలిపారు. హైదరాబాద్ జఖక్ష్మజు ప్రాంతంలో ఎలక్ట్రిక్ వాహనాలపై పన్నులు తొలగించడంతో దేశంలో అత్యధికంగా జుఎల స్వీకరణ పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణలోనే జుఎ తయారీ కోసం సంస్థలతో చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థను పర్యావరణహితంగా మార్చే దిశగా 2 లక్షలకుపైగా ఆటోరిక్షాలను రీట్రోఫిట్ చేస్తుండగా, 3,500 కంటే ఎక్కువ ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మారుస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ మెట్రోను ప్రస్తుత 71 కి.మీ. నుంచి 200 కి.మీ. పైగా విస్తరించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పరిశ్రమలను కోర్ అర్బన్ ప్రాంతం నుంచి పెరి అర్బన్ జోన్‌లకు తరలిస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగంగా మూసీ నది పునరుద్ధరణ, సరస్సులు, చెరువుల సంరక్షణ, వాటర్ గ్రిడ్, వనరుల నిర్వహణ ప్రణాళికలను ముఖ్యమంత్రి వివరించారు. హైడ్రా (న్ణక్ష్మాూా) రూపంలో పర్యావరణ రక్షణకు ప్రత్యేక పోలీసు దళాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో వాతావరణ ప్రమాదాలను తగ్గించి నగరాన్ని సురక్షితమైన, వేగంగా అభివృద్ధి చెందే నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. తెలంగాణను మొత్తం దేశానికి ఆదర్శంగా నిలబెట్టడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

## భూటాన్ ప్రధానితో భారత ప్రధాని భేటీ



బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీలో జరుగుతున్న ప్రతిష్టాత్మక ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, భూటాన్ ప్రధాని షెరింగ్ తోబ్గేతో బుధవారం ద్వైపాక్షిక చర్చలు జరిపారు. కృత్రిమ మేధ (ఏఐ)ను ప్రపంచ మేలు, సుస్థిర అభివృద్ధి కోసం ఎలా వినియోగించుకోవాలనే అంశంపై ఇరువురు నేతలు విస్తృతంగా చర్చించారు. భేటీ అనంతరం ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా స్పందిస్తూ, సమావేశం సఫలమైందని పేర్కొన్నారు. భారత్--భూటాన్ స్నేహబంధం పరస్పర విశ్వాసం, సద్భావనలపై ఆధారపడి కొత్త రంగాలకు విస్తరిస్తోందని తెలిపారు. ఏఐ సాంకేతికతను మానవాళి మేలు కోసం వినియోగించేందుకు ఇరు దేశాలు కలిసి పనిచేయనున్నట్లు చెప్పారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సహకారం, సాధించిన పురోగతిపై సమీక్ష జరిపినట్లు భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. ఇంధనం, కనెక్టివిటీ, అభివృద్ధి భాగస్వామ్యం, ప్రజల మధ్య సంబంధాల రంగాల్లో పురోగతిని పరిశీలించారని తెలిపారు. ఏఐ, డిజిటల్ సాంకేతికత రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు అంగీకరించినట్లు పేర్కొన్నారు. భూటాన్ ప్రధాని షెరింగ్ తోబ్గే బుధవారం ఉదయం ఢిల్లీ చేరుకోగా, కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి విమానాశ్రయంలో స్వాగతం పలికారు.

**గ్లోబల్ సౌత్‌కు తొలి గ్లోబల్ ఏఐ సదస్సు**


ఫిబ్రవరి 20 వరకు ఢిల్లీలోని భారత్ మండపంలో ఈ సదస్సు కొనసాగనుంది. గ్లోబల్ సౌత్ దేశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తొలి గ్లోబల్ ఏఐ సదస్సుగా ఇది ప్రాధాన్యం సంతరించుకుంది. "సర్వజన హితాయ, సర్వజన సుఖాయ" అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ సమ్మిట్‌లో 110కు పైగా దేశాలు, 30 అంతర్జాతీయ సంస్థలు పాల్గొంటున్నాయి. దాదాపు 20 దేశాధినేతలు, 45 దేశాల నుంచి మంత్రులు హాజరయ్యారు. ఈ సదస్సుకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రాన్, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా ద సిల్వా, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్, ఓపెన్‌ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మాన్ తదితరులు హాజరయ్యారు.

**కజకిస్థాన్ ప్రధానితో సమావేశం**

ఇదే సదస్సు సందర్భంగా ప్రధానమంత్రి మోదీ, కజకిస్థాన్ ప్రధాని ఓల్జాస్ బెక్టెనోవ్తో కూడా భేటీ అయ్యారు. వాణిజ్యం, ఇంధనం, కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్స్, రక్షణ రంగాల్లో ద్వైపాక్షిక సహకారానికి విస్తృత

## రంజాన్ మాసం ప్రారంభం

- సీఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు



బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

పవిత్ర రంజాన్ మాసం నెలవంక బుధవారం కనిపించింది. గురువారం నుంచి ముస్లింలు నెలరోజుల పాటు ఉపవాసాలు చేపట్టనున్నారు. బుధవారం ప్రత్యేక ప్రార్థనలు (తరావీ నమాజ్) చేశారు. నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదర సోదరీమణులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.రంజాన్ మాసం ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణనిచ్చే ఆధ్యాత్మిక కాలమని ఆయన పేర్కొన్నారు. ఈ పవిత్ర మాసం మనకు సహనం, దయ, క్షమ, సేవాభావం వంటి ఉన్నతమైన విలువలను నేర్పిస్తుందని తెలిపారు. ఈ పవిత్ర కాలంలో చేసే ప్రతి ప్రార్థన, ప్రతి ఉపవాసం, ప్రతి సత్కార్యం అల్లాహ్ కృపతో ఫలించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. రంజాన్ మాసం అందరి జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు, ఐశ్వర్యం, ఆరోగ్యం నింపాలని ప్రార్థించారు.

## విడాకులిచ్చిందన్న కోపంతో గర్భిణీని చంపిన మాజీ భర్త

- వనస్థలిపురంలో ఘటన




బలగం టీవి, హైదరాబాద్

విడాకులు ఇచ్చి రెండో వివాహం చేసుకుని ప్రశాంతంగా జీవిస్తున్న ఓ మహిళను ఆమె మాజీ భర్త అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మూడు నెలల గర్భవతిగా ఉన్న మహిళను హత్య చేయడం స్థానికంగా కలకలం రేపింది. పోలీసుల, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర బల్లాపూర్ చంద్రపూరికి జిల్లాకు చెందిన సునీతకు పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన మహేష్‌తో 2022లో పెద్దల సమక్షంలో అంగరంగ వైభవంగా వివాహం జరిగింది. అనంతరం ఇద్దరు కలిసి కెనడా వెళ్లారు. అక్కడ దంపతుల మధ్య మనస్పర్థాలు రావడంతో సునీత మూడు రోజుల్లో మళ్ళీ భారత్‌కు తిరిగి వచ్చేసింది. తర్వాత భర్త తనను కొడుతున్నాడని, మానసికంగా హింసిస్తున్నాడని చంద్రపూర్ జిల్లాలోని పోలీస్ స్టేషన్‌లో సునీత ఫిర్యాదు చేసింది. అనంతరం 2024లో కోర్టు వీరిద్దరికీ విడాకులు మంజూరు చేసింది. తన కొడుకు జీవితం సర్వనాశనం అయిందని మహేష్ అమ్మ కుమిలిపోయి చనిపోయింది. అనంతరం 2025 ఏప్రిల్‌లో సునీత రంగారెడ్డి జిల్లాకు చెందిన శ్రీనాథ్‌ను రెండో వివాహం చేసుకుని బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని లుబ్బిని ఎలైట్ కాలనీలో కేఎన్ఆర్ విడోస్ అపార్ట్మెంట్‌లో నాలుగో అంతస్తుల్లో నివసిస్తున్నది.

ఆమె ప్రస్తుతం మూడు నెలల గర్భవతి. అయితే తన భార్య తనకు విడాకులు ఇవ్వడం వల్లే తన తల్లి మానసిక వేదనతో చనిపోయిందని, తనపై కేసులు ఉండటం వలన తిరిగి కెనడాకు కూడా వెళ్లలేకపోతున్నానని మహేష్ మానసిక ఉన్మాదిలాగా తయారయ్యాడు. సునీతను అంతం చేద్దామని నిర్ణయించుకున్నాడు. ఇందులో భాగంగానే ఒక ప్రణాళిక బద్ధంగా అతను ఒక పెద్ద బ్యాగులో చెట్లు కోసే రంపం, ఒక కత్తి, రెండు చాకులు, పెట్రోలు, డీజిల్ డబ్బాలతో బుధవారం ఆమె నివసించే ఇంట్లోకి చొరబడ్డాడు. బెడ్‌రూమ్‌లో ఉద్యోగ విధుల్లో నిమగ్నమై ఉన్న సునీతను గది తలుపు మూసి కత్తితో కిరాతకంగా పొడిచి హత్య చేశాడు. అనంతరం గదిలో పెట్రోల్, కిరోసిన్ చల్లి తనపై కూడా పోసుకున్నాడు. మహిళ అరుపులు విన్న పక్కనే బట్టలు ఆరేస్తున్న అత్త గట్టిగా అరిచింది. దాంతో స్థానికులు అప్రమత్తమవడంతో నిందితుడు బాత్రూమ్‌లో దాక్కున్నాడు.స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలాన్ని చేరుకుని బెడ్ రూమ్ డోర్లను పగలగొట్టి లోపలికి ప్రవేశించి చూడగా సునీత రక్తపు మడుగులో పడి ఉంది. అయితే నిందితుడిని ఎస్సై రవి నాయక్ తన తెలివితో మాటల ద్వారా బయటికి తీసుకువచ్చి అదుపులోకి తీసుకున్నారు. తన జీవితాన్ని నాశనం చేయడం, తన అమ్మ చావుకు కారణమైనందువలన ఆమెను చంపినట్టు మహేష్ ప్రాథమిక విచారణలో ఒప్పుకున్నాడని పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు పంచనామా నిర్వహించి సునీత మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వనస్థలిపురం సీఐ తెలియజేశారు.

## ప్రజా అవసరాలకే ప్రాధాన్యం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ప్రీ-బడ్జెట్ సమీక్షల్లో సంక్షేమం, మౌలిక వసతులపై దృష్టి



బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదనల రూపకల్పనలో ప్రజా అవసరాలకే అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులకు ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలపై ప్రీ-బడ్జెట్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్ పాల్గొన్నారు.

సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను తక్షణమే సమర్పించాలని, వెంటనే క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా మైనార్టీ వసతి గృహాల మరమ్మత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ద్వారా అన్ని వర్గాల విద్యార్థులు ఉమ్మడి కుటుంబంలా కలిసి ఎదగాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.విద్యాసంస్థల్లో పారదర్శకత కోసం విద్యార్థులు, సిబ్బందికి బయోమెట్రిక్ విధానం అమలు చేసి కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయాలని ఆదేశించారు. వసతి గృహాల్లో విద్యుత్ వ్యయాన్ని తగ్గించేందుకు సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపుతో పాటు కొత్త మెనూను సమర్థవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో వసతి గృహాలను సందర్శించి రాత్రి బస చేస్తూ పరిస్థితులను పరిశీలించాలని ఆదేశించారు.

ఇరిగేషన్, సివిల్ సప్లైస్ శాఖలపై నిర్వహించిన మరో సమీక్షా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రంలో వరి సాగు పెరుగుతున్న నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా పంట మార్పిడి పై దృష్టి సారించాలని సూచించారు. పామ్ ఆయిల్, పప్పుధాన్యాల సాగును ప్రోత్సహించడం, పంట నిల్వ సామర్థ్యాన్ని పెంచడం అవసరమని పేర్కొన్నారు.రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖలపై జరిగిన ప్రీ-బడ్జెట్ సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. లక్ష కోట్లకు పైగా నిధులతో రహదారుల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. హ్యామ్ మోడల్ ప్రాజెక్టులు, రీజినల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్-విజయవాడ కారిడార్, ఫ్యూచర్ సిటీ నుంచి బందర్ పోర్టు వరకు, రావిర్యాల--శ్రీశైలం మార్గం వంటి కీలక ప్రాజెక్టులు పురోగమిస్తున్నాయని వివరించారు.రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి హడ్కో నుంచి రుణం పొందేందుకు ఆమోదం తెలుపుతూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వెల్లడించారు. బలోపేతమైన రహదారి మౌలిక వసతులే రాష్ట్ర అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు.

## ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు గ్రీన్‌సిగ్నల్

**తుది నిర్ణయం ఆర్వోదే: హైకోర్టు స్పష్టం**

బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో చైర్మన్ ఎన్నికకు నెలకొన్న అనిశ్చితికి తెరపడింది. చైర్మన్ ఎన్నికపై తుది నిర్ణయం ఆర్వో (రిటర్నింగ్ ఆఫీసర్)దేనని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. 19వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన ఆకుల యాదగిరిపై ఎలాంటి ఒత్తిడి తీసుకురావద్దని జిల్లా కలెక్టర్, పోలీసు అధికారులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. యాదగిరి స్వేచ్ఛగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని సూచించింది.

యాదగిరి కనిపించడం లేదంటూ ఆయన కుమారుడు హరికాంత్ దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. పిటిషన్‌ను పరిశీలించిన న్యాయస్థానం, యాదగిరి స్వచ్ఛందంగా తన నిర్ణయాలు తీసుకునేలా భద్రత కల్పించాలని అధికారులను ఆదేశించింది. హైకోర్టు స్పష్టీకరణతో ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక నిర్వహణకు ఉన్న అడ్డంకులు తొలగినట్లయ్యాయి.

## నేడు ఢిల్లీకి సీఎం

బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్- 2026' లో సీఎం ఏ రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొంటున్నారు. ఈనెల 16 న ప్రారంభమైన ఈ అంతర్జాతీయ సదస్సులో 20 దేశాల ముఖ్య నేతలు, ప్రతినిధులు, 40 దేశాలకు చెందిన నిపుణులు పాల్గొంటున్న విషయం తెలిసిందే. గురు, శుక్రవారాల్లో నిర్వహించే పలు సమావేశాల్లోని వీరితో పాటు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ ఇతర సీనియర్ అధికారులు కూడా రాష్ట్రం తరపున పాల్గొంటున్నారు.

## ధరణి వ్యవహారంలో డొంక కదిలింది

- అక్రమాలపై కఠిన చర్యలు తప్పవు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

ధరణి పోర్టల్‌లో జరిగిన అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర సచివాలయంలో ధరణి వ్యవహారంపై ఉన్నతస్థాయి కమిటీతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ధరణి పోర్టల్‌లోని లోపాలను ఆసరాగా చేసుకుని స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ చార్జీలలో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ఇది సాధారణ సాంకేతిక లోపం కాదని, వ్యవస్థాగతంగా సృష్టించిన లోపమని ప్రాథమికంగా గుర్తించినట్లు చెప్పారు. అత్యంత రహస్యంగా ఉండాల్సిన లాగిన్ వివరాలు కూడా భద్రంగా లేవని కమిటీ గుర్తించినట్లు వెల్లడించారు.ఫోరెన్సిక్ కోర్ ఆడిట్‌లో కోడ్ ఆడిట్ జరగలేదని గుర్తించి, తక్షణమే ధరణి పోర్టల్‌పై సమగ్ర కోడ్ ఆడిట్ నిర్వహించాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. సిరిసిల్ల, సిద్దిపేట తరహాలో రాష్ట్రవ్యాప్తంగా ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించి, ధరణి పేరుతో జరిగిన ప్రతి అక్రమాన్ని వెలికితీస్తామని చెప్పారు.

విదేశీ సంస్థ టెర్రాసిస్‌కు నిర్వహణ అప్పగించడం వల్లే సమస్యలు తలెత్తినట్లు మంత్రి అభిప్రాయపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టబోమని, ప్రభుత్వానికి రావాల్సిన ప్రతి పైసాను వసూలు చేస్తామని హెచ్చరించారు.అక్రమాలకు తావులేకుండా, అధికారుల అనవసర ప్రమేయం లేకుండా ప్రజలకు స్నేహపూర్వకంగా ఉండేలా 'భూ భారతి' పోర్టల్‌ను రూపుదిద్దుతున్నామని మంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజల భూములు, ఆస్తులకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని స్పష్టం చేశారు.సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్, సీఎంఆర్వో మందా మకరంద్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంత్, డీఐజీ సుభాష్, ఎస్‌బి ఎస్పీ సింధు శర్మ, సైబర్‌క్రైమ్ డీఎస్పీ ఎ.సంపత్, హోంశాఖ సలహాదారు పి.శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు

- సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక

బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ జీవో ఎంఎస్ నెం. 252 ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక ఒక ప్రకటన లో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, ఫ్రీ ల్యాన్సర్‌తో పాటు వెటరన్ జర్నలిస్టులు అక్రిడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి సమాచార శాఖ ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించిందని గుర్తు చేశారు. ipr.telangana.gov.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 9వ తేదీ నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో తీసుకోవడం జరుగుతున్నదన్నారు. అక్రిడిటేషన్ దరఖాస్తు, జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందనీ, దరఖాస్తు చేసుకునే సమయంలో ఏదైనా టెక్నికల్ సమస్యలు ఉత్పన్నమైతే సమాచార శాఖ మీడియా రిలేషన్ విభాగంలో సెల్ నెంబరు 9154170881కు కాల్‌చేసి కార్యాలయం పని వేళల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సంప్రదించవచ్చని తెలిపారు.

## యాదగిరిగుట్టలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ ఆధ్యాత్మిక సందడి**



బలగం టీవి, యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ప్రధాన ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ మూలవర్యుల అనుమతితో నిజాభిషేకం, విశ్వక్సేనారాధన, జలపూజ, పుట్టమట్టిలో నవధాన్యాల నాటకం, స్వస్తివాచనం వంటి వైదిక కార్యక్రమాలతో అర్చకులు, అధికారులు ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు.ఉదయం 10 గంటలకు స్వస్తివాచన ఘట్టాన్ని ప్రారంభించారు. సకల దేవకోటిని ఉత్సవాలకు ఆహ్వానిస్తూ సర్వలోకాలకు క్షేమం కలగాలని పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం ప్రార్థనలు నిర్వహించారు. తొలి పూజల్లో కలెక్టర్ హనుమంతరావు, ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, ఈవో భవాని శంకర్, డీఈవో భాస్కర్ శర్మ, ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 28వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగనున్నాయి. 24న స్వామివారి ఎదుర్కోలు, 25న తిరుకల్యాణ మహోత్సవం, 28న గర్భాలయంలోని మూలవరులకు సహస్ర ఘటాభిషేకం నిర్వహించి ఉత్సవాలకు ముగింపు పలుకనున్నారు. ఉత్సవాల సందర్భంగా నిత్యకల్యాణం, సుదర్శన నారసింహ హోమం, జోడు సేవలు, ఏకాదశి లక్ష పుష్పార్చనలను అధికారులు రద్దు చేశారు.

**బ్రహ్మోత్సవాల ముఖ్య కార్యక్రమాలు**

ఫిబ్రవరి 19: ఉదయం ధ్వజారోహణం, సాయంత్రం భేరిపూజ

ఫిబ్రవరి 20: ఉదయం మత్స్యావతార అలంకారం, రాత్రి శేషవాహన సేవ

ఫిబ్రవరి 21: ఉదయం వటపత్రశాయి అలంకారం, రాత్రి హంసవాహన సేవ

ఫిబ్రవరి 22: శ్రీకృష్ణాలంకార సేవ, రాత్రి పొన్నవాహన సేవ

ఫిబ్రవరి 23: గోవర్ధనగిరిధారి అలంకారం, సాయంత్రం సింహవాహన సేవ

ఫిబ్రవరి 24: జగన్మోహినీ అలంకారం, రాత్రి అశ్వవాహనంపై ఎదుర్కోలు వేడుక

ఫిబ్రవరి 25: రాత్రి తిరుకల్యాణ మహోత్సవం

ఫిబ్రవరి 26: రాత్రి దివ్యవిమాన రథోత్సవం

ఫిబ్రవరి 27: స్వామివారి చక్రతీర్థ స్నానం

ఫిబ్రవరి 28: సహస్ర ఘటాభిషేకంతో ఉత్సవాల పరిసమాప్తి

బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉండటంతో దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేసింది.

# అతివేగం బలిగొన్న ప్రాణం..

## కొల్చారం శివారులో ఘోర రోడ్డు ప్రమాదం



**బలగం టీవీ, మెదక్**

మెదక్ జిల్లా కొల్చారం గ్రామ శివారులో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అతివేగంగా వచ్చిన ఓ కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. మృతుడిని మెదక్ పట్టణానికి చెందిన వీవీ సిల్క్స్ బట్టల దుకాణ యజమాని వనపర్తి రోహిత్ గుప్తా (50)గా పోలీసులు గుర్తించారు. గాయపడిన వ్యక్తిని ఎల్లారెడ్డికి చెందిన విజయ్‌గా నిర్ధారించారు. వీరిద్దరూ విజయవాడకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. గాయపడిన విజయ్‌ను చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# సీఎం ప్రజావాణి మాట.. పట్టణాల్లో ఇద్దరమ్మ ఇళ్లకు బాట..

- **నగర, పట్టణ పేదలకు పది అంతస్తుల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు భేష్**
- **సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి హర్షం**



**బలగం టీవీ, హైదరాబాద్**

వారంలో ప్రతి మంగళ, శుక్రవారం రెండు రోజులపాటు మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో నిర్వహిస్తున్న సీఎం ప్రజావాణిలో భారీ ఎత్తున నగర, పట్టణ వాసుల నుంచి వస్తున్న ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల ఫీడ్ బ్యాక్ తో పేదలకు ఐదు నుంచి పది అంతస్తుల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకం అని సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి పేర్కొన్నారు.

హైదరాబాద్, సికింద్రాబాద్ ముఖ్యంగా పాతబస్తీ సహా పట్టణ ప్రాంతాల్లో నుంచి ఇందిరమ్మ ఇళ్ల కోసం పేద ప్రజల ప్రజలు సీఎం ప్రజావాణి తో పాటు కలెక్టర్ కార్యాలయాలలో దరఖాస్తు చేసుకుంటున్న విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి ప్రభుత్వమే వారికి ఇండ్లను నిర్మించి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారని చిన్నారెడ్డి అన్నారు. నగర, పట్టణ ప్రాంతాల్లో సొంత నివాస స్థలం ఉండకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వమే పేద ప్రజలకు స్వయంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం పట్ల చిన్నారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని నిర్ణయంతో రాష్ట్రంలోని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల రూపంలో నిలువనేడే నీడ కు మార్గం సుగమం కాబోతోందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలన అంటే పేద ప్రజలకు కొండంత అండ అని ఆయన అన్నారు.

**గ్రామీణ ఇందిరమ్మ లబ్దిదారులకు అండగా ప్రభుత్వం**

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పిందని, దీంతో బేస్మెంట్ స్థాయిలో పనులు పూర్తి చేసిన లబ్ధిదారులకు మేలు జరిగే నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు.

హౌసింగ్ కార్పొరేషన్ అనుమతి లేకుండా ఇప్పటికే బేస్మెంట్ స్థాయిలో పనులు పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు లక్ష రూపాయలు మినహాయించి మిగతా నాలుగు లక్షల రూపాయలు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. దీంతో లక్షలాదిమంది లబ్ధిదారులకు మేలు చేకూరుతుందని, ఇది శుభపరిణామం అని, ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వానికి చిన్నారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# క్యాతనపల్లిలో బాల్క సుమన్ అరెస్ట్

**బలగం టీవీ, మంచిర్యాల**



మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఛైర్మన్ ఎన్నికల నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికల ప్రక్రియపై ఉత్కంఠ కొనసాగుతుండగా బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. అనంతరం ఆయనను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. బాల్క సుమన్ అరెస్ట్‌కు నిరసనగా పెద్ద సంఖ్యలో కార్యకర్తలు అక్కడికి చేరుకుని అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో ఉద్రిక్తత మరింత పెరిగింది. క్యాతనపల్లిలో బీఆర్ఎస్, సీపీఐ పిలుపు మేరకు బుధవారం పట్టణ బంద్ కొనసాగుతోంది.మంగళవారం ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలను ఎంపీ వివేక్ వెంకటస్వామి అడ్డుకున్నారని, కాంగ్రెస్ కౌన్సిలర్లు తమపై దౌర్జన్యానికి పాల్పడి అసభ్యకరంగా ప్రవర్తించారని బీఆర్ఎస్, సీపీఐ మహిళా కౌన్సిలర్లు ఆరోపించారు. ఈ ఘటనతో వారు కన్నీటి పర్యంతమయ్యారు.

**హరీష్‌రావు ఖండన**

బాల్క సుమన్ అరెస్టును మాజీ మంత్రి హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ అప్రజాస్వామిక, అహంకార చర్యలను అడ్డుకున్నందుకే దళిత నాయకుడు బాల్క సుమన్‌ను అరెస్ట్ చేసి నిర్బంధించారని ఆరోపించారు. క్యాతనపల్లిలో బీఆర్ఎస్‌కు పూర్తి మెజారిటీ వచ్చినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని పరిహసించేలా వ్యవహరించిందని విమర్శించారు. అధికార, పోలీసు, ధన బలాలతో చట్టాలను తుంగలో తొక్కడం కాంగ్రెస్ అరాచక వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ గూండాగిరి రాజ్యమేలుతోందని, హంగ్ వచ్చిన మున్సిపాలిటీల్లో ప్రతిపక్ష నాయకులను బెదిరింపులు, సంతభేరాలు, కిడ్నాపులకు దిగుతూ ప్రజా తీర్పును కాలరాస్తోందని ఆరోపించారు. జనగాం సహా పలుచోట్ల దళిత మహిళా కౌన్సిలర్లపై దాడులు జరిగినప్పటికీ అధికారులు, పోలీసులు చోద్యం చూశారని విమర్శించారు. తొర్రూరు, జనగాం, ఇబ్రహీంపట్నం, జహీరాబాద్ వంటి ప్రాంతాల్లోనూ ప్రజా తీర్పును గౌరవించకుండా చైర్మన్ పీఠాలను అడ్డదారుల్లో దక్కించుకుంటున్నారని హరీష్‌రావు ఆరోపించారు. భూములను కబ్జా చేసినట్లే రాజకీయ పీఠాలను కూడా కబ్జా చేస్తున్నారని వ్యాఖ్యానించారు. బాల్క సుమన్‌ను భేషరతుగా విడుదల చేయాలని, ప్రజాస్వామిక వాతావరణంలో క్యాతనపల్లి చైర్మన్ ఎన్నిక నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌ను ఆయన డిమాండ్ చేశారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను జాతరలా నిర్వహించాలి

- **రాష్ట్రం గర్వపడేలా కబడ్డీ పోటీలు నిర్వహణ ఉండాలి**
- **ఈనెల 20 నుంచి 24 వరకు సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు**
- **కలెక్టర్ పర్యవేక్షణలో అధికా రులంతా సమన్వయం చేసుకొని కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలి**
- **మంత్రి వాకిటి శ్రీహరి**
- **కబడ్డీ పోటీల ఏర్పాట్లపై అధికారులతో టెలికాన్ఫరెన్స్**

**బలగం టీవీ, హైదరాబాద్**

మక్తల్‌లో సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను జాతరలా నిర్వహించాలని రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మక్తల్‌లో ఈనెల 20 నుంచి 24 వరకు నిర్వహించే కబడ్డీ పోటీల నిర్వహణపై ప్రజాప్రతినిధులు, జిల్లా అడిషనల్ కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఎం కప్–2026లో భాగంగా మక్తల్ పట్టణంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నామని, వీటిని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. కబడ్డీ నిర్వహణ ఏర్పాట్లపై అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకోవాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈనెల 20 నుంచి 24 వరకు కబడ్డీ పోటీలు జరుగనుండటంతో అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను అధికారులు సీరియస్‌గా తీసుకోని పనిచేయాలని ఆదేశించారు. మక్తల్ లో నిర్వహించే కబడ్డీ పోటీలు ఇతర రాష్ట్రాలకు దిక్సూచిగా నిలిచేలా నిర్వహణ ఉండాలని అభిప్రాయపడ్డారు. అందుకోసం అతిథ్యం, స్టేడియం, ఇతర ఏర్పాట్లపై దృష్టి సారించాలని అధికారులకు మంత్రి వాకిటి శ్రీహరి



సూచించారు. ఈ కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు 33 జిల్లాలనుంచి క్రీడాకారులు రానుండటంతో అన్ని ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత మనపై ఉందని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చే వారికి వసతులు తదితర అంశాల్లో ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని తెలిపారు. క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థులను కబడ్డీ పోటీల్లో భాగస్వాములను చేయాలని విద్యాశాఖ అధికారులను మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు. ఈ కబడ్డీ పోటీలకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు అతిథులుగా హాజరవుతున్నారని, వారందరిని గౌరవించుకోవాలని సూచించారు. పోలీస్, స్పోర్ట్స్, శానిటరీ, మున్సిపల్, విద్యుత్ అధికారులు ఎప్పటికప్పుడూ జిల్లా ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుంటూ కబడ్డీ పోటీలను విజయవంతానికి కృషిచేయాలని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రజాప్రతినిధులు కూడా కబడ్డీ పోటీలను సవాల్‌గా తీసుకోని అధికారులతో కలిసి ముందుకుపోవాలని మంత్రి చెప్పారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు, జిల్లా క్రీడల అధికారి, విద్యుత్, మున్సిపల్ కమీషనర్లు, తహాశీల్దార్లు, ఎంపీడీవో అధికారులు, మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస హన్మంతులు పాల్గొన్నారు.

## సీఎం కప్ ప్రారంభ కార్యక్రమానికి రావాలని సీఎంకు ఆహ్వానం

- **ఆహ్వానించిన మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివాసేనరెడ్డి**
- **పల్లె నుంచి పట్నం వరకు విద్యార్థుల్లో ఉన్న క్రీడా స్ఫూర్తిని గుర్తించేందుకే సీఎం కప్ నిర్వహణ- మంత్రి వాకిటి శ్రీహరి**

**బలగం టీవీ, హైదరాబాద్**



ఫిబ్రవరి 20న గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభంకానున్న సీఎం కప్–2026 కార్యక్రమానికి హాజరుకావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివాసేనరెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ వీణ సోనిబాలాదేవి లు ఆహ్వానించారు. తెలంగాణలోని పల్లె నుంచి పట్నం వరకు విద్యార్థులు, యువతీ,యువకుల్లో దాగి క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మొత్తం 44 రకాల క్రీడలను సీఎం కప్‌లో భాగంగా పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల పోటీతత్వంతో శారీరక దృఢత్వం మెరుగుపడుతుందని మంత్రి వాకిటి శ్రీహరి అభిప్రాయపడ్డారు. సీఎం కప్‌ను పాఠశాల విద్యనుంచి యూనివర్శిటీ స్థాయి విద్యార్థుల వరకు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి కోరారు.

# నగర పరిశుభ్రతపై రాజీ లేదు

- **అధికారులకు సీఎస్ కె. రామకృష్ణారావు కఠిన ఆదేశాలు**

**బలగం టీవీ, హైదరాబాద్**

గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నగర పరిశుభ్రతపై ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎస్‌కు వివరించారు. చెత్త సేకరణ విధానం, పారిశుధ్య చర్యలు, ప్రజా ఆరోగ్య పరిరక్షణపై తీసుకుంటున్న చర్యలను సీఎస్ సమగ్రంగా సమీక్షించారు. సంబంధిత వివరాలన్నింటినీ ఎప్పటికప్పుడు డ్యాష్‌బోర్డ్‌లో



నమోదు చేయాలని ఆదేశించారు.

జీహెచ్ఎంసీ పరిధిలో ప్రస్తుతం 4,500 స్వచ్ఛ ఆటోలు ఇంటింటికీ తిరిగి చెత్త సేకరిస్తున్నాయని, 2,650 స్వయం సహాయక బృందాలకు చెందిన మొత్తం 18,557 మంది శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్నారని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. నగరంలో రోజువారీగా సుమారు 7,800 టన్నుల చెత్త సేకరణ జరుగుతోందని వివరించారు.మున్సిపల్ శాఖ ప్రభుత్వంలో కీలకమని పేర్కొన్న సీఎస్, ప్రజల అవసరాలకు అనుగుణంగా బాధ్యతలు నిర్వర్తించాలని అధికారులకు సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయాలని సూచించారు. డ్రై, వెట్ వేస్ట్ వేర్వేరు సేకరణ, ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, మురుగునీటి శుద్ధి కేంద్రాల సమర్థ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నగరంలో పారిశుధ్య పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి, సమయానుకూల నివేదికలు సమర్పించాలని తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ వ్యవస్థల శుభ్రత పనులను ముందస్తుగా చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి టి.కె. శ్రీదేవి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీజన, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, జోనల్ కమిషనర్లు తదితర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## బాలికపై హత్య లైంగికదాడి కేసు నిందితుడి మృతదేహం చెరువులో లభ్యం

**బలగం టీవీ, అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్నమయ్య జిల్లా మదనపల్లిలో బాలికపై హత్యాచారం చేసిన నిందితుడు ఆత్మహత్య చేసుకున్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కరంబలకోట మండలం కనసానివారిపల్లె చెరువులో కులవర్ధన్ మృతదేహం కనిపించడంతో ప్రాంతంలో కలకలం రేగింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఎదురింట్లో నివసించే బాలికపై అత్యాచారం చేసి, అనంతరం నీళ్ల డ్రమ్ములో ముంచి హత్య చేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నిందితుడు కులవర్ధన్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. అయితే పూర్తి వివరాలు పోస్ట్‌మార్టం నివేదిక అనంతరం వెల్లడయ్యే అవకాశముందని తెలిపారు. నిందితుడి ఇంటి వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా చిన్నారి మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం తల్లిదండ్రులకు అప్పగించారు. వీరబల్లి మండలంలోని బాలిక స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు.

# బాల్క సుమన్‌ను వెంటనే విడుదల చేయాలి

- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**బలగం టీవీ, హైదరాబాద్:**

మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు.మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కే.టి. రామారావు తీవ్రంగా ఖండించారు. బడుగు బలహీన వర్గాల గొంతుకగా ఉన్న ఒక దళిత నాయకుడిని, ముందస్తు నోటీసులు లేకుండా బందిపోట్ల మాదిరిగా అరెస్టు చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పిరికిపంద చర్యకు నిదర్శనమని ఆయన ధ్వజమెత్తారు. క్యాతనపల్లిలో మంత్రి వివేక్ నేరుగా ఎన్నికల ప్రక్రియను శాసిస్తూ అధికారులపై ఒత్తిడి తేవడం రాజ్యాంగ విరుద్ధమని, నిష్పక్షపాతంగా ఉండాల్సిన రిటర్నింగ్ ఆఫీసర్లు మరియు పోలీసులు కాంగ్రెస్ నాయకుల కళ్లసైగలకు తలొగ్గి పని చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థల పతనానికి సంకేతమని హెచ్చరించారు.

శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయిందని, క్యాతనపల్లిలో ప్రజలు బీఆర్ఎస్‌కు స్పష్టమైన తీర్పు ఇచ్చినా, ఆ



తీర్పును అపహాస్యం చేస్తూ అభ్యర్థులను కిడ్నాప్ చేయడం, అడ్డుకున్న వారిపై కేసులు పెట్టడం సిగ్గుచేటని మండిపడ్డారు. వందల మంది పోలీసులను పెట్టి మరి క్యాతనపల్లిలో మంత్రి వివేక్ చేస్తున్న అరాచకాలను, ఎన్నికల అక్రమాలను ప్రశ్నించినందుకు మాజీ ఎమ్మెల్యే సుమన్ పై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం దారుణమన్నారు. బాల్క సుమన్ తో పాటు పార్టీ సీనియర్ నేతలను కార్యకర్తలను పోలీసులు వేధించడం ఆపాలని, లేకుంటే ఇప్పుడు అధికార పార్టీకి మంత్రికి అడుగులకు మడుగులొత్తుతు... అక్రమాలకు పాల్పడుతున్న ప్రతి ఒక్క పోలీస్ అధికారి భవిష్యత్తులో తగిన ప్రతిఫలం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ మార్కు 'కబ్జా రాజకీయం' నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. ధొర్రూర్, జనగామ, జహీరాబాద్‌లలో జరిగిన సంఘటనలు చూస్తుంటే, ప్రజలు ఓట్లేసి గెలిపించిన కౌన్సిలర్లను సంతలో పశువుల కంటే హీనంగా కొనుగోలు చేస్తూ, దొరకని వారిని పోలీసులతో కిడ్నాప్ చేయిస్తున్న తీరు అమానుషంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జనగామలో ఒక దళిత మహిళా ప్రజాప్రతినిధిపై సాక్షాత్తూ అధికారుల ముందే దాడులు జరుగుతున్నా రక్షణ కల్పించలేకపోయారంటే, ఈ రాష్ట్రంలో సామాన్యుల పరిస్థితి ఏమిటని కేటీఆర్ నిలదీశారు. బాల్క సుమన్‌ను మరియు అక్రమంగా నిర్బంధించిన బీఆర్ఎస్ కార్యకర్తలను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

మున్సిపల్ ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం మరియు గవర్నర్ తక్షణమే జోక్యం చేసుకుని సమగ్ర విచారణ జరిపించాలని, అధికార పార్టీ మెప్పు కోసం చట్టాన్ని అతిక్రమిస్తున్న పోలీసు అధికారుల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.అక్రమ అరెస్టులతో మా గొంతు నొక్కలేరని, నిర్బంధాలతో మా పోరాటాన్ని ఆపలేరని, కాంగ్రెస్ సాగిస్తున్న ఈ రాక్షస పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని కేటీఆర్ స్పష్టం చేశారు.

# భీమేశ్వర స్వామి వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్..

**బలగం టీవీ, వేములవాడ :**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎల్. రమాదేవి స్వామివారి శేష వస్త్రం,లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

మొక్కు చెల్లించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అభిమాని మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామానికి చెందిన గడ్డం శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మి దంపతులు కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేశారు. ఆది శ్రీనివాస్ వేములవాడ ఎమ్మెల్యేగా గెలిస్తే, స్వామివారికి ఎమ్మెల్యే ఎత్తుకు సమానంగా తులాభారం బెల్లం పంచిపెడతామని మొక్కుకున్నారు.తమ మనసులో పెట్టుకున్న సంకల్పం నెరవేరడంతో, స్వామివారి సన్నిధిలో తులాభారం బెల్లం పంచిపెట్టి మొక్కును చెల్లించుకున్నారు.



## బాల్క సుమన్‌పై అక్రమ కేసులు ఉపసంహరించాలి: ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**బలగం టీవీ, హైదరాబాద్**



రాష్ట్రంలో పోలీసులు అధికార పార్టీకి కొమ్ము కాస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.మాజీ ఎంపీ, ప్రభుత్వ మాజీ విప్ బాల్క సుమన్ పై పోలీసులు అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పిదాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్నందునే సుమన్ పై అక్రమ కేసులు పెడుతున్నారని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన పోలీసులు పాలకుల మెప్పు పొందేందుకు ఏకపక్షంగా వ్యవహరిస్తుండడం శోచనీయమన్నారు. బెదిరింపులు, అదిరింపులు, వేధింపులు, దాడులు, అక్రమ కేసుల బనాయింపు, అరెస్టులకు బీఆర్ఎస్ శ్రేణులు భయపడరని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. సుమన్ పై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించి, నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిందిగా డీజీపీ శివధర్ రెడ్డిని ఎంపీ వద్దిరాజు కోరారు.

# ముఖ్యమంత్రిగా, మున్సిపల్ మంత్రిగా రేవంత్ రెడ్డి ఘోర వైఫల్యం..

- **బీఆర్ఎస్ విప్ కె.పి. వివేకానంద**

**బలగం టీవీ, హైదరాబాద్:**




మున్సిపల్ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్ష కేవలం ఆర్భాటం తప్ప మరొకటి కాదని అసెంబ్లీ బీఆర్ఎస్ విప్ కె.పి. వివేకానంద ఎద్దేవా చేశారు. బుధవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంపై ఘాటైన విమర్శలు చేశారు.

"తనే రాజు.. తనే మంత్రి అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి, ప్రజల అవసరాలు తీర్చడంలో రెండేళ్ల రెండు నెలల పాలనలో పూర్తిగా విఫలమయ్యారు. వీధి దీపాలు కూడా వెలిగించలేని వ్యక్తి విజన్ 2047 గురించి మాట్లాడటం హాస్యాస్పదం. రేవంత్ రెడ్డికి దావోస్ పర్యటనలపై ఉన్న శ్రద్ధ నగరంలో దోమల నిర్మూలనపై లేదు" అని వివేకానంద విమర్శించారు.

కేసీఆర్ హయాంలో హైదరాబాద్ స్థాయిని కేటీఆర్ ప్రపంచ పటంలో నిలబెట్టారని, నేడు కాంగ్రెస్ పాలనలో ఆ ప్రతిష్ఠ మసకబారుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఆమోదించిన సెకండ్ ఫేస్ మెట్రో ప్రాజెక్టును రద్దు చేసి నగర ప్రజలకు అన్యాయం చేశారు. నార్త్ హైదరాబాద్ మెట్రో డిమాండ్ పై సీఎం స్పందించడం లేదు. హైడ్రా పేరుతో హడావుడి చేసి ఇప్పుడు పార్కులకు ఫెన్సింగ్ వేయడమే గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారు. ఇది ఒక పెద్ద డ్రామాగా మారింది. జీహెచ్ఎంసీని మూడు ముక్కలు చేయడం అశాస్త్రీయం. కేవలం ఆదాయంపైనే మక్కువ చూపిస్తున్న ప్రభుత్వం, మెట్రో వాటర్ బోర్డును ఎన్ని భాగాలు చేస్తుందో చెప్పాలి. "హైదరాబాద్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క ఇల్లయినా నిర్మించిందా? అని నేను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సవాల్ విసురుతున్నాను. కేసీఆర్ కట్టిన డబుల్ బెడ్రూం ఇళ్లకు రంగులు వేసి ఇందిరమ్మ ఇళ్లుగా చూపిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు" అని వివేకానంద మండిపడ్డారు.

మున్సిపల్ ఎన్నికల కోసం రేవంత్ రెడ్డి అరాచకాలకు పాల్పడుతున్నారని, క్యాతనపల్లిలో మెజార్టీ ఉన్నప్పటికీ బాల్క సుమన్‌ను ఇబ్బందులకు గురిచేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆయన అన్నారు. ప్రజల అవసరాల కంటే పన్నుల వసూళ్లపైనే సీఎంకు శ్రద్ధ ఎక్కువ అని దుయ్యబట్టారు. రానున్న రోజుల్లో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ఆయన హెచ్చరించారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి..

- **మరొకరికి తీవ్ర గాయాలు..**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

అతివేగం ఒక యువకుడి ప్రాణాన్ని బలితీసుకోగా, మరొకరిని ఆసుపత్రి పాలు చేసింది. తంగళ్ళపల్లి మండల పరిధిలోని మండేపల్లి గ్రామ శివారులో జరిగిన బైక్ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం..సిరిసిల్ల పట్టణంలోని సుందరయ్య నగర్‌కు చెందిన మీసా అజయ్ (21), తన స్నేహితుడు ఎలగందుల శివమణితో కలిసి సోమవారం రాత్రి కేసీఆర్ నగర్ నుంచి సిరిసిల్లకు తన యాక్టివా స్కూటర్ (౧+ 23ా 1499) పై బయలుదేరారు. మార్గమధ్యలో మండేపల్లి శివారులోని రాముని గుట్ట సమీపంలోకి రాగానే, అజయ్ తన వాహనాన్ని అతివేగంగా నడపడంతో నియంత్రణ కోల్పోయి స్కూటర్ స్కిడ్ అయింది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర రక్తగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే వారిని సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ తరలిస్తుండగా మార్గమధ్యలో డ్రైవర్ మీసా అజయ్ మృతి చెందాడు. వెనుక కూర్చున్న శివమణి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్స పోందుతున్న బాధితుడి బంధువు జక్కని త్రివేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తంగళ్ళపల్లి ఎస్ఐ ఉపేంద్ర చారి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ జూడో పోటీలకు సిరిసిల్ల విద్యార్థి పెద్ది రిష్విక్ ఎంపిక...

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**



రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన పెద్ది రిష్విక్ రాష్ట్రస్థాయి సీఎం కప్ జూడో ఛాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారు. గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేటకు చెందిన రిష్విక్, ప్రస్తుతం కరీంనగర్‌లోని మానేరు హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్నారు.

రిష్విక్ ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీల్లో, రాష్ట్రస్థాయిలో కూడా మెడల్ సాధించి జిల్లా పేరు ప్రఖ్యాతులు పెంచడమే లక్ష్యంగా రిష్విక్ కఠోర సాధన చేస్తున్నారు. కోచ్‌ల మార్గదర్శకత్వంలో రిష్విక్ చూపిస్తున్న క్రమశిక్షణ, నైపుణ్యంపై కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రస్థాయిలో రిష్విక్ విజయం సాధించాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.



## రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు మహర్షి పాఠశాల విద్యార్థినులు ఎంపిక..!

- **జిల్లా స్థాయిలో గెలిచి రాష్ట్రస్థాయికి అర్హత...**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

జిల్లా కేంద్రంలోని గోపాల్ నగర్ లో గల మహర్షి హైస్కూల్ విద్యార్థినులు క్రీడారంగంలో తమ సత్తా చాటారు. జిల్లా స్థాయి అండర్-16 బాలికల ఫుట్‌బాల్ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన విద్యార్థినులు సుకృత, శ్రీనిక, హాసిని, ఉపాసనలు మైదానంలో పట్టుదలతో ఆడి జిల్లా జట్టులో స్థానం సంపాదించడమే కాకుండా, రాష్ట్రస్థాయిలో ఆడేందుకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బూర శ్రీనివాస్, ప్రిన్సిపాల్ శ్వేత విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం గర్వకారణమని, రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థినుల విజయానికి సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయులను, సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు.


## భారత్‌కు తిరిగి రాలేను: విజయ మాల్యా

**బలగం టీవీ, ముంబై**

పరారీలో ఉన్న వ్యాపారవేత్త విజయమాల్య తాను భారత్‌కు తిరిగి రాలేనని బాంబే హైకోర్టుకు తెలిపారు. యుకే కోర్టులు జారీ చేసిన చట్టపరమైన ఆదేశాల ప్రకారం ఇంగ్లాండ్‌ను వదిలి వెళ్లడానికి తనపై నిషేధం ఉందని, అంతర్జాతీయ ప్రయాణ ఆంక్షల కారణంగా భారత్‌కు రావడం సాధ్యం కాదని తన తరపు న్యాయవాది ద్వారా హైకోర్టుకు వివరించారు. మాల్యా భౌతికంగా కోర్టు ముందు హాజరుకాకపోయినా, తనపై నమోదైన రెండు పిటిషన్లను విడివిడిగా విచారించాలని సీనియర్ న్యాయవాది అమిత్ దేశాయ్ ధర్మాసనాన్ని కోరారు. పిటిషన్ విచారణకు మాల్యా ప్రత్యక్ష హాజరు అవసరం లేదని వాదించారు.అయితే గతవారం చీఫ్ జస్టిస్ చంద్రశేఖర్, జస్టిస్ గౌతమ్ అనఖాద్‌లతో కూడిన ధర్మాసనం మాల్యా దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణకు నిరాకరించింది. పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడిగా ప్రకటించడాన్ని సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు విచారించలేమని స్పష్టం చేసింది. మాల్యాకు నిజంగా భారత్‌కు తిరిగి వచ్చే ఉద్దేశం ఉందా? లేదా? అని కూడా కోర్టు ప్రశ్నించింది.

# అజేయంగా సూపర్ 8కు భారత్

(మొదటి పేజీ తరువాయి)




పెరగడంతో వరుసగా వికెట్లు కోల్పోయి ఒత్తిడిలో పడింది. చివర్లో జాక్ లయన్ (26; 16 బంతులు), నో క్రోస్ (25 నాటౌట్) దూకుడుగా ఆడుతూ విజయం ఆశలు రేకెత్తించారు. 18వ ఓవర్లో 12 పరుగులు, 19వ ఓవర్లో 18 పరుగులు సాధించి మ్యాచ్‌ను రసవత్తరంగా మార్చారు. చివరి ఓవర్లో 28 పరుగులు అవసరమైన దశలో శివమ్ దూబె బౌలింగ్‌కు వచ్చాడు. తొలి మూడు బంతులకు వరుసగా రెండు పరుగులు వచ్చినా, నాలుగో బంతికి లయన్ ఔటయ్యాడు. చివరి రెండు బంతుల్లో నాలుగు పరుగులే రావడంతో భారత్ 17 పరుగుల తేడాతో విజయం సాధించింది. భారత్ ఇన్నింగ్స్‌లో శివమ్ దూబె (66; 31 బంతులు) మెరుపు ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. 6 సిక్సర్లు, 4 ఫోర్లతో బౌండరీల ద్వారానే 52 పరుగులు సాధించాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (34), తిలక్ వర్మ (31), హార్దిక్ పాండ్య (30) విలువైన పరుగులు చేశారు. ఇషాన్ కిషన్ (18; 7 బంతులు) వేగంగా ఆడే క్రమంలో ఔటయ్యాడు.భారీ అంచనాలతో బరిలోకి దిగిన అభిషేక్ శర్మ మరోసారి నిరాశపరిచాడు. ఆర్యన్ దత్ వేసిన తొలి ఓవర్ మూడో బంతికి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఈ టోర్నీలో వరుసగా మూడోసారి డకౌట్ నమోదు చేసి చెత్త రికార్డు మూటగట్టుకున్నాడు. నెదర్లాండ్స్ బౌలర్లలో లోగన్ 3, ఆర్యన్ దత్ 2, కైల్ 1 వికెట్ సాధించారు.

# యూఏఈపై దక్షిణాఫ్రికా ఘన విజయం

### 6 వికెట్ల తేడాతో గెలుపు

**బలగం టీవీ, హైదరాబాద్**

టీ20 ప్రపంచకప్‌లో ఢిల్లీలో యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు ఘన విజయం సాధించింది. 123 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ప్రోటీస్ 13.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించింది.



కెప్టెన్ మార్క్రమ్ 11 బంతుల్లో 28 పరుగులు (5 ఫోర్లు, 1 సిక్స్) చేసి వేగంగా ఆడగా, బ్రెవిస్ 25 బంతుల్లో 36 పరుగులు (1 ఫోర్, 3 సిక్సులు) చేసి జట్టును విజయ తీరాలకు చేర్చాడు. ర్యాన్ రికెల్టన్ 30 పరుగులతో రాణించాడు. డికాక్ (14), స్టబ్స్ (6 నాటౌట్), జాసన్ స్మిత్ (3 నాటౌట్) తమ వంతు పాత్ర పోషించారు.యూఏఈ బౌలర్లలో హైదర్ అలీ, జవాదుల్లా, అర్ఫాన్, ఫారుఖ్ తలో వికెట్ సాధించారు.

ముందుగా టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన యూఏఈ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 122 పరుగులు చేసింది. అలీషన్ షరాఫు 45 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, మహ్మద్ వసీమ్ 22 పరుగులు చేశాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో కార్బిన్ బోష్ 3 వికెట్లు తీసి మెప్పించగా, అన్రిచ్ నోర్జే 2, జార్జి లిండే 1 వికెట్ సాధించారు.

# సూపర్ 8 బెర్తులు ఖరారు.. ఎవరితో ఎవరంటే...?

**బలగం టీవీ, హైదరాబాద్**

ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ 2026 అసలు సిసలైన ఉత్కంఠభరిత దశకు చేరుకుంది. 20 జట్లతో ప్రారంభమైన ఈ మెగా టోర్నమెంట్ ప్రస్తుతం సూపర్ 8 దశలోకి ప్రవేశించింది. సెమీ ఫైనల్స్‌లో నాలుగు స్థానాల కోసం ఎనిమిది మేటి జట్లు హోరాహోరీ పోరుకు సిద్ధమయ్యాయి. ఫిబ్రవరి 21 నుంచి మార్చి 1 వరకు భారత్, శ్రీలంక వేదికలుగా కీలక మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. లీగ్ దశలో ప్రతి గ్రూపు నుంచి టాప్–2లో నిలిచిన జట్లు సూపర్ 8కు అర్హత సాధించాయి.

**సూపర్ 8లో జట్లు**

ఈ దశకు చేరిన జట్లలో భారత్, వెస్టిండీస్, జింబాబ్వే, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, శ్రీలంక, ఇంగ్లండ్, పాకిస్థాన్ ఉన్నాయి. ఈ జట్లను నాలుగు చొప్పున రెండు గ్రూపులుగా విభజించారు.

గ్రూప్–1: భారత్, వెస్టిండీస్, జింబాబ్వే, దక్షిణాఫ్రికా.

ఈ గ్రూప్‌కు చెందిన మ్యాచ్‌లు భారత నగరాల్లో జరుగనున్నాయి.

గ్రూప్–2: న్యూజిలాండ్, శ్రీలంక, ఇంగ్లండ్, పాకిస్థాన్.

ఈ గ్రూప్ మ్యాచ్‌లకు శ్రీలంక ఆతిథ్యం ఇస్తోంది.

డిఫెండింగ్ ఛాంపియన్‌గా భారత్ బరిలోకి దిగుతుండగా, వెస్టిండీస్, ఇంగ్లండ్, పాకిస్థాన్, శ్రీలంక జట్లకు కూడా టైటిల్ గెలిచిన అనుభవం ఉంది. దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు నిలకడైన ప్రదర్శనతో బలమైన పోటీదారులుగా నిలుస్తున్నాయి. ఈ టోర్నీలో అనూహ్య ప్రదర్శనతో ఆకట్టుకున్న జింబాబ్వే కూడా సూపర్ 8లో అదృష్టాన్ని పరీక్షించుకోనుంది.

ప్రతి గ్రూప్ నుంచి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. దీంతో ప్రతి మ్యాచ్ కీలకంగా మారనుంది.

**సూపర్ 8 పూర్తి షెడ్యూల్**

ఫిబ్రవరి 21: న్యూజిలాండ్ పాకిస్థాన్ -- కొలంబో
ఫిబ్రవరి 22: ఇంగ్లండ్ శ్రీలంక -- పల్లెకెలె
ఫిబ్రవరి 22: భారత్ దక్షిణాఫ్రికా -- అహ్మదాబాద్
ఫిబ్రవరి 23: జింబాబ్వే వెస్టిండీస్ -- ముంబై
ఫిబ్రవరి 24: ఇంగ్లండ్ పాకిస్థాన్ -- పల్లెకెలె
ఫిబ్రవరి 25: న్యూజిలాండ్ శ్రీలంక -- కొలంబో
ఫిబ్రవరి 26: వెస్టిండీస్ దక్షిణాఫ్రికా -- అహ్మదాబాద్
ఫిబ్రవరి 26: భారత్ జింబాబ్వే -- చెన్నై
ఫిబ్రవరి 27: ఇంగ్లండ్ న్యూజిలాండ్ -- కొలంబో
ఫిబ్రవరి 28: పాకిస్థాన్ శ్రీలంక -- పల్లెకెలె
మార్చి 1: జింబాబ్వే దక్షిణాఫ్రికా -- ఢిల్లీ
మార్చి 1: భారత్ వెస్టిండీస్ -- కోల్‌కతా

# ప్రేమాభిషేకం'కు 45 వసంతాలు




### ● ఏఎన్‌ఆర్‌కు అన్నపూర్ణ స్టూడియోస్ ఘన నివాళి

**బలగం టీవీ, హైదరాబాద్**

తెలుగు సినీ చరిత్రలో అద్భుత దృశ్యకావ్యంగా నిలిచిన నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు కెరీర్‌లో చిరస్మరణీయమైన 'ప్రేమాభిషేకం' చిత్రం విడుదలై నేటితో 45 ఏండ్లు పూర్తయ్యాయి. ఈ చారిత్రాత్మక సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్ సోషల్ మీడియా వేదికగా ప్రత్యేక వీడియోను విడుదల చేసి ఏఎన్‌ఆర్‌కు ఘనంగా నివాళులు అర్పించింది.

దర్శకరత్న దాసరి నారాయణరావు దర్శకత్వంలో, అక్కినేని వెంకట్ మరియు నాగార్జున నిర్మాణంలో రూపొందిన ఈ చిత్రం 1981 ఫిబ్రవరి 18న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదలైన వెంటనే అద్భుత విజయాన్ని సాధించిన ఈ చిత్రం అప్పట్లో పలు రికార్డులను సృష్టించింది.

ప్రత్యేకంగా ఎనిమిది కేంద్రాలలో ఏకధాటిగా 365 రోజులకు పైగా ప్రదర్శితమై, తెలుగు చిత్ర పరిశ్రమలో తొలి 'ప్లాటినమ్ జూబ్లీ' చిత్రంగా చరిత్రలో నిలిచింది. సంగీత దర్శకుడు చక్రవర్తి అందించిన స్వరకల్పనలో "వందనం.. అభివందనం", "దేవీ మౌనమా" వంటి గీతాలు నేటికీ శ్రోతలను అలరిస్తూనే ఉన్నాయి.

ఏఎన్‌ఆర్ సరసన శ్రీదేవి, జయసుధ తమ అద్భుత నటనతో ప్రేక్షకులను మెప్పించగా, క్యాన్సర్ బాధితుడి పాత్రలో అక్కినేని నాగేశ్వరరావు పండించిన భావోద్వేగ నటన ప్రేక్షకులను కన్నీటిపర్యంతం చేసింది.

విశేషమేమిటంటే, అక్కినేని నాగేశ్వరరావు--అన్నపూర్ణాదేవి వివాహ వార్షికోత్సవం రోజే ఈ చిత్రం విడుదల కావడం, అదే తేదీన ఇప్పుడు 45 వసంతాలు పూర్తిచేసుకోవడం అక్కినేని కుటుంబ సభ్యులు, అభిమానులకు మధుర జ్ఞాపకంగా నిలిచింది.




# 'విష్ణు విన్యాసం' టీజర్ విడుదల

### ● వాస్తు--ప్రేమ నేపథ్యంలో నవ్వుల సందడి

**బలగం టీవీ, హైదరాబాద్**

యువ హీరో శ్రీ విష్ణు నటిస్తున్న తాజా చిత్రం 'విష్ణు విన్యాసం' ప్రేక్షకుల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. యదునాథ్ మారుతిరావు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో నయన్ సారిక హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమా ఫిబ్రవరి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర టీజర్‌ను విడుదల చేశారు. ఇందులో వాస్తును కచ్చితంగా అనుసరించే వ్యక్తిగా శ్రీ విష్ణు కనిపించాడు. తనదైన కామెడీ టైమింగ్‌తో మరోసారి ప్రేక్షకులను అలరించాడు. ప్రేమించిన అమ్మాయే తనకు పెళ్లి సంబంధం చూడమని అడిగితే ఆ యువకుడి పరిస్థితి ఎలా ఉంటుందో అనే అంశాన్ని వినోదాత్మకంగా చూపించినట్లు టీజర్ ద్వారా అర్థమవుతోంది. హాస్యంతో పాటు భావోద్వేగాల మేళవింపుతో టీజర్ ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తుతోంది. మొత్తానికి 'విష్ణు విన్యాసం' టీజర్ సినిమాపై అంచనాలను పెంచింది.

# నిర్మాతగా నిత్యామీనన్ కొత్త అడుగు

### ● 'కీయురి ప్రొడక్షన్స్' స్థాపన -- భావోద్వేగ కథలకు ప్రాధాన్యం

**బలగం టీవీ, హైదరాబాద్**



అందం, అభినయం, సహజ నటనతో ప్రేక్షకుల మనసులను గెలుచుకున్న ప్రముఖ నటి నిత్యామేనన్ తన సినీ ప్రయాణంలో మరో కొత్త అధ్యాయాన్ని ఆరంభించారు. 2024లో తిరు చిత్రంబలం చిత్రానికి గాను జాతీయ అవార్డు అందుకున్న ఆమె, ఇప్పుడు సొంత నిర్మాణ సంస్థను స్థాపించి నిర్మాతగా అడుగుపెట్టారు. 'కీయురి ప్రొడక్షన్స్' పేరుతో స్థాపించిన ఈ బ్యానర్‌ను 2026 ఫిబ్రవరి 17న సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించారు. నటిగా ఇప్పటికే అనేక విజయాలు సాధించిన నిత్యామేనన్, ఇప్పుడు కథలను నిర్మించే బాధ్యతను కూడా స్వీకరించడం సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

**ప్రత్యేక వీడియోతో ప్రకటన**

నిత్యామీనన్ తన సోషల్ మీడియా ఖాతాలో ప్రత్యేక వీడియోను విడుదల చేస్తూ సంస్థ ప్రారంభాన్ని ప్రకటించారు. 'కీయురి' అనే పేరుకు ఉన్న భావాన్ని వివరించిన ఆమె, ఇది భూమి గుహల లోతుల్లో నుంచి వెలువడిన రాతి ముక్కలా, కాంతిని తాకుతూ రూపం సంతరించుకునే భావనను సూచిస్తుందని చెప్పారు. రూపురేఖలు లేని ఆలోచనలకు రూపం ఇచ్చే వేదికగా ఈ సంస్థ పనిచేస్తుందని తెలిపారు.

ఈ నిర్మాణ సంస్థ ద్వారా కేవలం సినిమాలు తీయడం కాకుండా, మనసులను లోతుగా తాకే, ఆలోచింపజేసే కథలను ప్రేక్షకులకు అందించడమే తన ముఖ్య లక్ష్యమని నిత్య స్పష్టం చేశారు. "మనసులను తాకే కథలు, ఆలోచనలు పంచే చిత్రాలు" అనే సందేశంతో తన ఉద్దేశాన్ని అభిమానులతో పంచుకున్నారు. కమర్షియల్ అంశాలతో పాటు భావోద్వేగాలకు ప్రాధాన్యం ఇచ్చే కంటెంట్‌పై దృష్టి సారించనున్నట్లు వెల్లడించారు.




# సూపర్-8కు పాకిస్థాన్

### నమీబియాపై పాక్ భారీ విజయం

**బలగం టీవీ, కొలంబో**

టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్ జట్టు సూపర్–8 దశకు అర్హత సాధించింది. గ్రూప్–ఏలో భాగంగా బుధవారం కొలంబో వేదికగా నమీబియాతో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో పాకిస్థాన్ 102 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది.

ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 3 వికెట్లకు 199 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. ఓపెనర్ షాహిబ్జాదా ఫర్హాన్ 58 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్సులతో అజేయంగా 100 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. కెప్టెన్ సల్మాన్ అఘా 38 పరుగులు చేయగా, షాదాబ్ ఖాన్ 36 పరుగులతో రాణించాడు. నమీబియా బౌలర్లలో జాక్ బ్రెస్సెల్ రెండు వికెట్లు, గెర్హార్డ్ ఎరాస్మస్ ఒక వికెట్ తీశారు.

200 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నమీబియా 17.3 ఓవర్లలో 97 పరుగులకు ఆలౌట్ అయింది. లారెన్ స్టీన్‌కాంప్ (23), అలెగ్జాండర్ (20) మాత్రమే కొంత ప్రతిఘటన చూపగా, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. పాకిస్థాన్ బౌలర్లలో ఉస్మాన్ తారిక్ 4/16తో నాలుగు వికెట్లు తీసి మ్యాచ్‌ను ఏకపక్షం చేశాడు. షాదాబ్ ఖాన్ 3/19తో మూడు వికెట్లు పడగొట్టాడు. నమీబియా టోర్నీ నుంచి నిష్క్రమించింది. అలాగే అమెరికా జట్టు కూడా ఈ ఫలితంతో ప్రపంచకప్ పోటీకి వీడ్కోలు పలికింది.